# President Message

తెలుగు కళా సమితి సభ్యులకు, శ్రేయోభిలాషులకు, దాతలకు,

సునమస్సులు. 34 సంవత్సరాల తెలుగు కళా సమితి చరిత్రలో రెండవ సారి ఎన్నికలు జరిగాయి. సమర్థత, సమైక్యత, నైపుణ్యం మా బలాలు; అనుభవం, అభిరుచి, అంకిత భావం మా ఆయుధాలు అంటూ మీ ముందుకు వచ్చాము. ఎన్నికల్లో మమల్ని అత్యధిక మెజారిటీతో మమ్మల్ని గెలిపించారు. మీ అందరి ద్వారా ఎన్నుకొన్న కార్యవర్గం ఇది.

Uppala Sudhaker (President)
Medisetty Ranga (Vice President)
Tadepalli Renu (Treasurer)
Rachakulla Madhu (Secretary)
Gedela Damu (Membership Chair)
Gopu Prameela (IT & Events Chair)
Yeluri Venu (IT & Events Chair)
Gandi Jyothi (Youth Chair)
Darisipudi Usha (Community Chair)

నూతన కార్యవర్గం తరఫున మీ అందరకూ నా కృతజ్ఞతలు.

మనకు ఎంతో ప్రతిభావంతులైన స్థానిక కళాకారులు ఉన్నారు. వారికి ప్రోత్సాహం ఇవ్వడం మా కర్తవ్యంగా భావిస్తున్నాము. వీరు మరియు ప్రముఖ కళాకారులతో కలిపి చక్కటి సాంస్కృతిక కార్యక్రమాలు, కొంగ్రొత్త కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తాము. ఈ సంస్థకు స్థాపకులే మూల స్తంభాలు, వారికోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని, మొదటి తరం వారిని ఆకర్షించాలని మా అభిమతం.

తెలుగు భాషకు, సాహిత్యానికి పెద్ద పీట వెయ్యాలని, సాహితీ కార్యక్రమాలు క్రమం తప్పకుండా జరపాలని, తెలుగు జ్యోతిని పునరుద్దరించాలని మేము నిర్ణయించాము. ఈ పత్రిక ముద్రణ ఖర్చుతో కూడుకొన్నది. సాహితీ ప్రియులు సహకరించాలని విన్నపం. సాంస్కృతిక, సాహితీ సేవలతో పాటు సామాజిక సేవ కూడా చేయడం చాలా ముఖ్యం. తె.క.స. పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తోంది. వీటిని ఇంకా పెంచాలని నూతన కార్యవర్గం భావిస్తోంది.

నేటి యువతే రేపటి భవిత, యువతను ఆకర్షించడం చాలా అవసరం. యువతకు మన సంస్కృతి, విలువలను నేర్పటం వారిని చక్కటి పౌరులుగా తీర్చి దిద్దడం మన కర్తవ్యం. యువతను అన్ని కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేలా చేయాలని, యువతకు ఉపయోగపడే, మేధస్సును అభివృద్ధి చేసే పలు పనులు చేయాలని మా సంకల్పం.

న్యూ జెర్సీ మరియు ప్రక్క రాష్ట్రాలలో తెలుగు వారి సంఖ్య చాలా పెరిగింది. కాని సభ్యుల సంఖ్య అంతగా పెరగలేదు. తెలుగు కళా సమితి సభ్యత్వం పెంచడం తక్షణ కర్తవ్యం. జీవితకాల సభ్యత్వ రుసుమును $100 డాలర్లకు తగ్గించాలని (ఇప్పటి నుంచి ఆగస్టు 31 వరకు) కొత్త కార్యవర్గం నిర్ణయం తీసుకోంది. మీ స్నేహితులను అత్యధిక సంఖ్యలో సభ్యులుగా చేర్పించాలని మా మనవి.

సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత ఉపయోగించుకోవడం ద్వారా సంస్థ చేస్తున్న పనులు ఎప్పటికప్పుడు మీకు తెలపడం, మీ అభిప్రాయాలు సలహాలు తెలుసుకోవడం, తద్వారా కార్యక్రమాలను చక్కదిద్దుకోవాలని మా అభిలాష.

గత దశాబ్దంలో ఎన్నో జాతీయ, స్థానిక తెలుగు సంస్థలు అమెరికాలో ఆవిర్భవించాయి. పోటీ తత్త్వం కుడా చాలా పెరిగింది. సోషల్ నెట్ వర్క్స్ బాగా పెరిగాయి. ప్రతి వారం ఎన్నెన్నో కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇలాంటి వాతావరణంలో మంచి కార్యక్రమాలు చెయ్యడం, వాటికి సరిపడా నిధులు సమకూర్చుకోవటం చాలా కష్టమైనా పని. అయినప్పటికీ ఎందరో దాతలు/సంస్థలు తెలుగు కళా సమితికి విరాళాలు ఇవ్వడం వల్ల ఎన్నో కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించాము. అదే సహకారం, సహాయం ఈ క్రొత్త కార్యవర్గానికి అందిస్తారని ఆశిస్తున్నాము. మీ అందరి అభిమానంతో, ఆశీస్సులతో తెలుగు కళా సమితిని ముందుకు తీసుకు వెళ్ళాలని, మరింత అభివృద్ధి చేయాలని మా ఆశయం.

**ఉప్పల సుధాకర్**

అధ్యక్షులు (2018-20) ,తెలుగు కళా సమితి